
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com


18 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

బుధవారం 30 అక్టోబర్ 2024


## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు

- నవంబర్ 6 నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ
- సర్వే నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను కలెక్టర్లు పకడ్బందీగా పూర్తి చేయాలి
- సర్వే షెడ్యూల్ పై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలి
- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



మిగతా 4లో

## డ్రగ్ ఫ్రీ మెదక్ గా మార్చుదాం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మిగతా 5లో

## ఆర్ కే జిన్నింగ్ మిల్లు, పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

### రాష్ట్ర రవాణా, బి సి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్

- జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి
- కనీస మద్దతు ధర కంటే తక్కువగా అమ్మరాదు
- మౌలిక వసతులు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత
- రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలి







- కొనుగోలు కేంద్రాలు పెంచాలి
- రైతులకు తొందర పడరాదు
- క్షేత్ర స్థాయి అధికారులది పర్యవేక్షణ ఉండాలి
- రైతులకు మద్దతుగా స్థానిక నాయకులు ఉండాలి
- డిఫాల్ట్ మిల్లులకు ధాన్యం కేటాయింపు లేదు

మిగతా 5లో

## దేశీయంగా స్టంట్ లు తయారు చేయడం వల్ల గుండె ఆపరేషన్ల ఖర్చు తగ్గుతుంది

### శ్రీధర్ బాబు, రాష్ట్ర ఐ టి శాఖ మంత్రి.

ఆయుష్మాన్ భారత్ పిఏంజన్ ఆరోగ్య యోజన ను ప్రారంభించిన ప్రధానమంత్రి మోడీ



మిగతా 8లో

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను కలిసిన అదనపు కలెక్టర్ మెంచు నగేష్



- మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ గా మెంచు నగేష్.
- బాధ్యతలు స్వీకరణ - జిల్లా కలెక్టర్, గారి సలహాలు సూచనలు, - వివిధ శాఖల- అధికారుల సమన్వయంతోలి అభివృద్ధి - సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడానికి విశేష కృషి చేస్తా

: అదనపు కలెక్టర్ మెంచు నగేష్

మిగతా 5లో

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు విస్తృత ఏర్పాటు



మిగతా 8లో

# రోడ్లు విస్తరణ పనులు వేగవంతం చేయాలి

## మాదాపూర్‌లో రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన పీఏసీ చైర్మన్ గాంధీ



మాదావూర్,మేజర్ న్యూస్ : రోడ్డు విస్తరణ పనులు నాణ్యత ప్రమాణాల తో చేపట్టాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అధికారులకు సూచించారు. మాదావూర్ డివిజన్ పరిధిలోని హైటెక్ ఫుడ్ కోర్ట్ నుండి యశోద హాస్పిటల్ వరకు అదేవిధంగా భారత్ పెట్రోల్ పంపు నుండి హైటెక్ సిటీ ఫ్లై ఓవర్ వరకు రూ.262.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు,సర్వీస్ రోడ్డు విస్తరణ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ హైటెక్ సిటీ ఫ్లై ఓవర్ నుండి యశోద హాస్పిటల్ ముందు ఫ్లై ఓవర్ వరకు నిత్యం ట్రాఫిక్ సమస్య తో వాహనదారులు, సాఫ్ట్వేర్ ఉద్యోగులు, వాహనదారులు ట్రాఫిక్ లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని , దీని దృూఎష్టిలో పెట్టుకొని సర్వీస్ రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ అభివృూఎద్ధి పనులతో ట్రాఫిక్ సమస్య తీరి వాహన దారులకు సాంత్వన చేకూరునని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. పనులు నాణ్యత ప్రమాణాల తో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని చైర్మన్ గాంధీ అధికారులకు సూచించారు. అదేవిధంగా రోడ్డు విస్తరణ పై అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగినది. రోడ్డు విస్తరణ వలన ట్రాఫిక్ తగ్గి ,సమయం , వాహనాల ఇంధనం ఆదా అవుతుందనిఅన్నారు.



అదేవిధంగా మాదావూర్ డివిజన్ అభివృూఎద్ధి లో భాగంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ శర్మ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ సంఘాల ఐక్యతతో కాలనీల అభివృద్ధి

### కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : సంక్షేమ సంఘాల ఐక్యమత్యంతోనే కాలనీలు అభివృూఎద్ధి చెందుతాయని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ 131 డివిజన్, పద్మనగర్ ఫేజ్ 1 కాలనీ సంక్షేమ సంఘం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ కాలనీ అభివృూఎద్ధికి కృూఎషి చేయాలని కోరారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ సంఘాలతోనే కాలనీల అభివృూఎద్ధి సాధ్యమవుతుందని అన్నారు. కాలనీలో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృూఎష్టికి తీసుకురావాలని, కాలనీ అభివృూఎద్ధికి తాను కృూఎషి చేస్తానని వారికి మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేకేఎం ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు కూన శ్రీనివాస్ గౌడ్, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు సత్తిరెడ్డి, దయాకర్, ముత్యాలు, వెంకటేశ్వరరావు, శివ నాగిరెడ్డి, ఖాసీం పీరా, జై సింహా రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, ప్రసాద్, అరవింద్, సత్యం, క్రిష్ణారావ్, వేణుమోహన్, సుబ్బారెడ్డి, రంగసుబ్బయ్య, భాస్కర్ రెడ్డి, రమణారెడ్డి, సందీప్ రెడ్డి, ఠాకూర్ వినోద్ సింగ్, సుబ్బారావు, సురేందర్ రెడ్డి, సంగమేశ్వర రావు, శ్రీనివాస్, ప్రభంజన్ రెడ్డి, నరసింహారెడ్డి, భాస్కరాచారి, చంద్రశేఖర రావు, నాగరాజు, రాజేష్, వినోద్ రాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం సదర్ ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం పట్ల హర్షం

### రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : యాదవుల సదర్ ఉత్సవాలను రాష్ట్ర పండుగగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించి, నిధులు కేటాయించడం పట్ల రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యాదవ సంఘాల నేతలతో కలిసి ఆయన మాట్లాడారు సదర్ సమ్మేళన ఉత్సవాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి పది జిల్లాలలో నిర్వహిస్తామని వెల్లడించారు ఈ ఉత్సవాల నిర్వహణకు రూ. కోటి 50 లక్షలు మంజూరు చేసినందుకు రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంత్రులకు ఆయన కృూఎతజ్ఞతలు తెలిపారు కులాల మతాల అతీతంగా సదర్ సమ్మేళనాల్లో పాల్గొనాలని పిలువునిచ్చారు యాదవుల పట్ల ప్రభుత్వం చూపిన ప్రేమకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు గత ప్రభుత్వాలు సదర్ ఉత్సవాలను అధికారికంగా నిర్వహించలేదని పలుమార్లు యాదవ సంఘాలు ప్రభుత్వం దృూఎష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని తెలిపారు .దీపావళి నుంచి వారం రోజులపాటు వివిధ జిల్లాల్లో సదర్ సమ్మేళనాలు జరుగుతాయని ఆయన వెల్లడించారు. సమావేశంలో యాదవ సంఘం నేతలు శంకర్ యాదవ్, పాండు యాదవ్, మహేందర్, శంకర్రావు, నిరంజన్ ,అడ్వకేట్ అనిల్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా 9వ ఆయుర్వేద దినోత్సవ ఉత్సవాలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం మరియు ఆయుష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కింగ్ కోఠి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో ఉన్న ఆయుర్వేద విభాగం వారు తొమ్మిదో ఆయుర్వేద దినోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ధన్వంతరి జయంతిని పురస్కరించుకొని ఉచిత హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హాస్పిటల్స్ సూపరిండెంట్ డాక్టర్ రాజేందర్నాథ్, ఆర్ ఎం ఓ డాక్టర్ సాధన లు ప్రారంభించారు. సీనియర్ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపును నిర్వహించి రోగులకు ఉచితంగా మందులను అందజేశారు. దాదావు 90 మంది రోగులు ఈ వైద్య శిబిరాన్ని ఉపయోగించుకొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ మాట్లాడుతూ ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్య సిబ్బంది, ఫార్మసిస్టులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# లైఫ్ లైన్ తులసి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

కాప్రా,మేజర్ న్యూస్..ఈసీఐఎల్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన లైఫ్ లైన్ తులసి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ను మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి,నేమూరి మహేష్ గౌడ్,హస్పటల్ సీఈవో డాక్టర్ ఎనుముల శ్రావణ్,హెచ్ఓడి డాక్టర్ ఆర్ మదన్ కుమార్,సర్జికల్ డైరెక్టర్,జనరల్ సర్జన్ డాక్టర్ రామచంద్రరావు,ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ వరుణ్ తేజ,ఆర్ఎంఓ డాక్టర్ సాయివివేక్,అడ్మిన్ ఇందుమతి,జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి,హస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఏకేవై టీం



ధర్నాచౌక్‌లో సదర్ ఉత్సవాలు విజయవంతం కావడం పట్ల యువనేతలు టీం ఏకేవై బ్రదర్స్ రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్ యాదవ్, రాష్ట్రకాంగ్రెస్ యూత్ ప్రధాన కార్యదర్శి ఎం. అవరింద్ కుమార్ యాదవ్‌లు హర్షం వ్యక్తం చేసారు. సదరు వేడకల కర్త,కర్మ క్రియ ఈ బ్రదర్స్ కావడం విశేషం!మాజీ రాజ్యసభ సభ్యుడు ఎం.,అంజన్‌కుమార్ యాదవ్ విజయప్రస్థానానికి ఈ ఇరువురు దోహదపడుతున్నారు.రాష్ట్రకాంగ్రెస్‌లో, నగర కాంగ్రెస్‌లో వీరిద్దరు కీలకభూమికి పోషిస్తున్నారు. సదర్‌ను రాష్ట్రవేడుకగా సీఎం ప్రకటించడమంతో యావత్త్ రాష్ట్ర యాదవ సమాజం సీఎం రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటుందని వీరు పేర్కొన్నారు.

# అక్షిత ఫౌండేషన్ సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే వివేకానంద్





గాజులరామారం మేజర్ న్యూస్ : అక్షిత ఫౌండేషన్ వారు చేసే సేవలు అభినందనీయమని, పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు అక్షిత ఫౌండేషన్ చేస్తున్న కృూఎషి అమోఘమని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు. మంగళవారం 125 గాజులరామారం డివిజన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అక్షిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పదవ తరగతి విద్యార్థుల వుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు నోట్ బుక్ వుస్తకాల కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలువునిచ్చారు. పదవ తరగతి విద్యార్థుల విద్యాభివృూఎద్ధి కోసం అక్షిత ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ సురేష్ కుమార్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, ఉపాధ్యక్షులు ఇబ్రహీం ఖాన్, నవాబ్ భాయ్, మూసా ఖాన్, గోవర్ధన్ రెడ్డి, సురేష్, సుంకరి చందు, వెంకటేష్, నవీన్, శేఖర్, మహిళా అధ్యక్షురాలు సంధ్యా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద శంకరంపేట లోని వెంకటేశ్వర కాలనీలో పోలీస్ కానిస్టేబుల్ ఇంట్లో చోరీ

# ఎనిమిదిన్నర తులాల బంగారం.. 30 తులాల వెండి అపహరణ



పెద్ద శంకరంపేట్... మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట లోని వెంకటేశ్వర కాలనీలో నివాసం ఉంటున్న పోలీస్ కానిస్టేబుల్ దంతెల సీమాన్ ఇంట్లో గుర్తుతెలియని దుండగులు దొంగతనానికి పాల్పడి ఎనిమిదిన్నర తులాల బంగారం.. 30 తులాల వెండి.. 15వేల రూపాయల నగదు దొంగిలించిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది.. దంతెల సీమాన్ అల్లాదుర్గం పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తు పెద్ద శంకరంపేట లో నివాసం ఉంటున్నాడు.. పేట ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం దంతెన సీమాన్ సోమవారం ఉదయం 9 గంటలకు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లిన అనంతరం ఈరోజు ఉదయం 11 గంటల సమయంలో ఇంటికి రాగా ఇంటి ముందర ఉన్న తలుపులు వేసిన వేసినట్లుగానే ఉన్నాయన్నారు.. లోపల ఉన్న తలుపు యొక్క తాళం పగలగొట్టి ఇంట్లోని బెడ్ రూమ్ లోని బీరువా మొత్తం పగలగొట్టి అందులో ఉన్న బట్టలు చిందరవందరగా పడేయడంతో పాటు మూడు తులాల బంగారు నాను.. మూడు తులాల పుష్యలతాడు.. ఒక తులం బుట్ట కమ్మలు.. అర తులం బంగారు కమ్మలు 30 తులాల వెండి వస్తువులు.. వీటితోపాటు 15వేల రూపాయల నగదు గుర్తుతెలియని దొంగలు దొంగిలించినట్లు ఆయన వివరించారు.. సంఘటన స్థలాన్ని అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి.. పేట ఎస్ఐ శంకర్ పోలీసులు పరిశీలించి వివరాలు సేకరిస్తున్నారు.. బాధితుడు సీమాన్ దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోతం రెడ్డి

మద్దూరు/మేజర్ న్యూస్ : సమాజంలో అన్ని వృత్తుల కెల్లా ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రాఘోతం రెడ్డి అన్నారు. మంగళవారం మద్దూరు మండల కేంద్రంలోని తాజ్ మహల్ గార్డెన్ లో పి ఆర్ టి యూ మండల అధ్యక్షుడు కామిడీ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతనగా మద్దూర్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం బూరుగు శ్రీశైలం ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సమాజ నిర్మాతలైన ఉపాధ్యాయ వృత్తికి ఉపాధ్యాయులు మన్నె తీసుకురావాలన్నారు. ఉత్తమ సేవల అందించడం ద్వారానే ఉద్యోగులకు ఉత్తమ గుర్తింపు లభిస్తుంది అన్నారు. ఉద్యోగ విరమణ అనేది ప్రతి ఒక్కరికి సహజమన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో బూరుగు శ్రీశైలం



అందించిన సేవలు మరువలేని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి అదరాసుపల్లి శశిధర శర్మ, రిటైర్డ్ ఎంఈఓ నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎం చంద్రశేఖర్ శర్మ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నాగేందర్, వంగ శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చల్లా కరుణాకర్, చేర్యాల దూల్మిట్ట మండలాల అధ్యక్షుడు కేవీఎన్ రెడ్డి, వంగ శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం జాతీయ అవార్డు పురస్కారాన్ని అందుకున్న

# ప్రముఖ సామాజిక సంఘ సేవకుడు కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ నివాసి మానవతా వాదిగా తన తండ్రి అడుగుజాడలో నడుస్తూ అనేక సామాజిక కార్యక్రమాలతో ప్రముఖ సంఘసేవకుడిగా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్న సేవలను గుర్తించి శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ, శ్రీ భవాని కూచిపూడి నర్తనశాల సమిష్టిగా నిర్వహించిన భారత్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో భాగంగా, ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డు పురస్కారాన్ని కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి కి బీరంగగూడెం శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం సన్నిధిలో ఏర్పాటుచేసిన అవార్డు పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవినేని రఘునందన్ రావు, ప్రముఖ జ్యోతిష్య శాస్త్రజ్ఞుడు దైవజ్ఞ శర్మ దైవజ్ఞ శర్మ, శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ సంస్థ అధినేత డా. కళా అశోక్ నక్కా, శ్రీ భవాని కూచిపూడి నర్తనశాల అదియేత్రి భవాని, దళిత రత్న డా. ఏర్పుల శ్రీనివాస్ చేతుల మీదుగా గౌరవ సన్మానాన్ని చేసి ఏపీజే అబ్దుల్ కలాం అవార్డును అందించడం జరిగింది.ఈ సందర్భంగా కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి చేసిన సేవలను సభలో ముఖ్య అతిథి గా విచ్చేసిన మాధవనిని రఘునందన్ రావు, వేదికను అలంకరించిన పలువురు ప్రసంగించారు. కార్యక్రమంలో భారత్ బుక్ ఆఫ్ రికార్డ్ అధినేత, సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి రాష్ట్ర నాయకులు ఎడ్ల రమేష్, కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్,పలువురు ప్రముఖులు ఆనంద్ కృష్ణారెడ్డిని అభినందించడం జరిగింది, ఈ సందర్భంగా ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ నేను చిన్ననాటి నుండి నా తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ పేద ప్రజల కన్నీటి తుడవడం



కోసం, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం, మహిళ హక్కుల పరిరక్షణ కోసం, బడుగు బలహీనవర్గాల విద్యార్థిని విద్యార్థులు ఉన్నత చదువులు అందుకోవడం కోసం, నా వంతు ఆర్థిక సంపూర్ణ సహకారాన్ని అందిస్తూ, నిరంతరం పేదల శ్రేయస్సు కోసం పరితపిస్తున్న నా సేవలను గుర్తించి నాకు జాతీయ ఏపీజే అబ్దుల్ కలాం అవడు ఎంపిక చేసి ప్రతిష్టాత్మకంగా అవార్డును నాకు అందించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ ఈ అవార్డును కీర్తిశేషులు నా తండ్రి గారికి, సేవా కార్యక్రమంలో నాకు సంపూర్ణ సహకారం అందిస్తున్న మా కుటుంబ సభ్యులకు ఈ అవార్డును అంకితం చేస్తున్నానని, సమాజంలో మరింత సేవలను చేయుటకు మరింత బాధ్యత పెరిగిందని ఈ సందర్భంగా ఆనంద్ కృష్ణారెడ్డి తెలియడం తెలియజేయడం జరిగింది.

## అనుమతి లేకుండా బాణా సంచాలకు విక్రయిస్తే చర్యలు తప్పవు : ఎస్సై షేక్ మహబూబ్

మద్దూర్/మేజర్ న్యూస్ : దీపావళి పండుగను పురస్కరించుకొని మండలంలోనీ అన్ని గ్రామాలలో దుకాణదారులు అనుమతి లేకుండా బాణా సంచాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై షేక్ మహబూబ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై షేక్ మహబూబ్ మాట్లాడుతూ బాణాసంచాలు విక్రయించే దుకాణదారులు సంబంధిత అన్ని శాఖల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అనుమతి తీసుకున్న దుకాణదారులు ఊరికి దూరంగా దుకాణం ఏర్పాటు చేసుకొని విక్రయించాలని సూచించారు. అనుమతితో విక్రయించే దుకాణాదారులు తప్పనిసరిగా అధికారుల నియమ నిబంధనలు పాటించాలన్నారు. అనుమతి లేకుండా బాణ సంచాలు నిల్వచేసిన విక్రయించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## అనుమతులు లేకుండా నిర్మించిన చర్చి కూల్చివేత

### భారీగా పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేసిన అధికారులు

### విచారణ చేపట్టిన ఆర్ఐ బాలకిషన్



కొండపాక మేజర్ న్యూస్.... మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల సార్ల వాడలో అనుమతి లేకుండా నిర్మించిన క్రిస్టియన్ చర్చి నీ అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు కూల్చివేయడంతో సార్లవాడలో భారీ పోలీసులు పికెటింగ్ ఏర్పాటు చేశారు ఆర్ ఐ బాలకిషన్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఎలాంటి నిర్మాణం చేపట్టవద్దని సర్వే నంబర్ 131 ప్రభుత్వ భూమిలో ఇలాంటి నిర్మాణాలు చేపట్టడం చట్ట వ్యతిరేకత చర్యని ఆయన అన్నారు దీనిపై పూర్తి విచారణ చేపట్టి పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని ఆయన తెలిపారు పై అధికారులు ఏ చట్టపరమైన చర్యలు తీసుకుంటారు వాటికి అనుగుణంగా వారిపై తగు చర్యలు తీసుకుంటామని బాలకిషన్ తెలిపారు గ్రామంలో ఎలాంటి గొడవలు కాకుండా ఉదయం నుండే భారీ పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు తిరుపతి రమేష్ కు చెందిన ప్రభుత్వ అసైన్డ్ భూమిని ఇతరులకు అమ్మడంతో వారు ఎలాంటి అనుమతులు లేకుండా చర్చి నిర్మించడంతో ఇట్టి విషయంపై మండల బిజెపి నాయకులు స్థానిక పంచాయతీ కార్యదర్శి మల్లారెడ్డి దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి స్పందన లేదని వారు తెలిపారు

## రైతును సన్మానించిన జినేక్స్ సీడ్స్ రీజినల్ మేనేజర్ కోటి రెడ్డి



మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : నారుమడి సిద్ధం చేసుకునే ముందు మేలిమి రకాలతో నారు మడిని చేసుకున్నట్లయితే మంచి దిగుబడుతో పాటు అధిక లాభాలు అర్జించవచ్చని జినేక్స్ సీడ్ రిజినల్ మేనేజర్ కోటిరెడ్డి మంగళ వారం రోజున మండల కేంద్రంలో రైతులతో మాట్లాడుతూ అన్నారు. జీనేక్స్ సీడ్స్ ఇండియా వారి సౌజన్యంతో రీసెర్చ్ వరి రోలెక్స్009 దొడ్డు రకానికి సంబంధించి అవగాహన కల్పించారు. రీసర్చ్ వరి రోలెక్స్009 ని మిరుదొడ్డికి చెందిన బాలయ్య అతని సొంత వ్యవసాయ భూమిలో 5 ఎకరాలలో రీసెర్చ్ వరి రోలెక్స్ 009 సాగు చేయగా అధిక దిగుబడి రావడంతో జినేక్స్ సీడ్స్ సంస్థ వారి ఆధ్వర్యంలో చుట్టుపక్కల గ్రామాల రైతులతో దాదాపు 200 మంది రైతులతో క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం బాలయ్య రైతుని జినెక్స్ సీడ్స్ సంస్థ వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ జినేక్స్ సీడ్స్ ద్వారా రీసెర్చ్ వారి రోలెక్స్ 009 దొడ్డు రకం వరి సాగు చేయడంతో అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు. పంటల్లో వచ్చే పురుగుల గురించి దోమల మచ్చల గురించి తెగుల గురించి రైతులు నష్టపోకుండా సలహాలు సూచనలను తెలియజేశారు. రీసెర్చ్ వరి రోలెక్స్009 రకం ఎకరానికి దాదాపు 35 నుంచి 40 క్వింటాళ్లు వస్తుందని రైతులకు తెలిపారు.జినేక్స్ సీడ్స్ లో వరి, మొక్కజొన్న, పత్తి, వివిధ రకాల విత్తనాలు లభిస్తాయని రైతులకు జినేక్స్ సీడ్స్ కంపెనీ రీజినల్ ఆఫీసర్ వివరించాడు. ఈ కార్యక్రమంలో రామాంజనేయ ఫర్టిలైజర్ యజమాని బాలకిషన్ ఏరియా ఆపీసర్సు ,నవీన్, బాల్ రెడ్డి, వివిధ గ్రామాల రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లభ్యమైన వ్యక్తి శవమై తెలిన మృతి దేహం



రాయికొడ్, సూర్య మేజర్ న్యూస్ మండల పరిధిలోని నాగ్వార్ గ్రామానికి చెందిన మొహమ్మద్ యూసుఫ్ (49) లారి డ్రైవర్ గా విధులను నిర్వర్తించేవాడు, గత 10 రోజుల నుండి ఇంట్లో నుండి ఉదయం 9:00 గంటలకు బయటకు వెళ్లిన వ్యక్తి తిరిగి ఇంటికి చేరుకోలేదు దానితో కుటుంబ సభ్యులు బయటకు వెళ్లిన వ్యక్తి తిరిగి ఇంటికి రాలేదు అని స్థానిక పోలీస్ స్టేషన్ లో కుమారుడైన ముహమ్మద్ ఆసిఫ్ పిర్యాదు చేశారు.కానీ ఎలాంటి ఆచూకీ దొరకలేదు అదే వ్యక్తి మంగళవారం నాడు రోజున చిమ్నపూర్ ఎక్స్ రోడ్డు వద్ద ఒక హోటల్ వెనక ఉన్న మురుగు నీరు ఉన్న గుంతలో పడి శవమై తేలడంతో అక్కడున్న స్థానికులు చూసి పోలీసులకు సమాచారం ఇవ్వగా ఆ సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకుని శవాన్ని బయటకు తీశారు. అనంతరం మృతి దేహానికి పోస్టుమార్టం నిర్వహించడం జరిగింది అని స్థానిక ఎస్సై నారాయణ తెలిపారుద.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి..రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర తహసిల్దార్ కార్యాలయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి



కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సమీక్షించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లా స్థాయిలో కలెక్టర్ లు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు.

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ,..

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక ,ఆర్థిక ,విద్య ,ఉపాధి, రాజకీయ, కుల సర్వే ) నిర్వహణ విధి విధానాలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామని అన్నారు.ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరిస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందని, తీసి ఎస్సీ ఎస్టీ ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ అవకాశాల వారికి మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ సర్వే ఉపయోగిస్తామని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ప్రజా ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్షల మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తుందని, అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు.ప్రతి ఇంటి నుంచి వివరాలు సేకరణ జరగాలని, దానికి తగిన విధంగా ప్లాన్ తయారు కావాలని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్ లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ అందించాలని, గ్రామం మండల జిల్లా సాయి ప్రభుత్వ అధికారులను ఎంపిక చేయాలని, సి.ఆర్.పీ, గెస్ట్ టీచర్ల సేవలు తీసుకోవచ్చని అన్నారు. 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండేలా ఈబీ మ్యాప్ లను అప్ డేట్ చేయాలని, ఎన్యుమరేటర్ కు నిర్దిష్టమైన ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబీ) కేటాయించాలని, 10 ఈబీ బ్లాక్ లకు డేటా సేకరణ పర్యవేక్షణకు సూపర్వైజర్ ఉండాలని, సూపర్ వైజర్ 10% ఇండ్లను ర్యాండం గా ఎంచుకొని డేటా వివరాలు తనకి చేయాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారులు నోడల్ అధికారిగా నియమించాలని, ఇలాంటి పెద్ద స్థాయి సర్వేలలో గత అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎన్యుమరేటర్ సూపర్వైజర్ లకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు.సర్వే నిర్వహణకు అవసరమైన ఫారంలు మార్గదర్శకాలు ముద్రణ స్టేషనరీ ఏర్పాట్లు చేయాలని, ఇండ్ల జాబితా చేపట్టాలని అన్నారుసర్వే షెడ్యూల్ వివరాలు ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభించాలని, సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా విరుద్ధంగా ప్రచారం చేయాలని అన్నారు. సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలని అన్నారు.ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబం యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలియజేయాలని, నింపిన షెడ్యూల్ ఫారం లోని జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. రోజువారి సర్వే పూర్వకతిని జిల్లా వారీగా ఏరోజుకారోజు సాయంత్రం 6 గంటలకు తెలియజేయాలని అన్నారు.

సిద్దిపేట నుంచి పాల్గోన్న లిరాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూలి, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ చరిత్రలో నిలిచిపోయే ప్రక్రియ అవుతుందని అన్నారు. సర్వే నిర్వహణ పై శాసనసభ తీర్మానం ప్రవేశపెట్టి, క్యాబినెట్ లో ఆమోదం పొంది సంబంధిత ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు.ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ సిద్ధం చేయాలని అన్నారు. సర్వే ప్రక్రియ పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. సూపర్వైజర్ లు సర్వే వివరాలు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు. సీఎస్ నుంచి క్షేత్రస్థాయి అధికారి వరకు సమన్వయంతో పని చేస్తూ ఏ తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలని, దేశానికే రోల్ మోడల్ విధంగా మన పని తీరు ఉండాలని అన్నారు.

నల్గొండ నుంచి పాల్గొన్న రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ,... సర్వే నిర్వహణ షెడ్యూల్ ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. సర్వే పూర్తి చేసిన ఇంటికీ స్టిక్కర్ అంటించాలని అన్నారు.

మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ..

ఎన్యుమరేటర్ లతో ఇంటింటి సర్వే నిర్వహించడం ఎంత ముఖ్యమో, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి డాటా ఎంట్రీ వివరాలను తప్పులు లేకుండా ఎంట్రీ చేయడం అంతే ముఖ్యమని అన్నారు. అనంతరం లిధాన్యం కొనుగోలు పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షిస్తూలి జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు.జిల్లాలో వచ్చే దాన్యం దిగుబడి, అందుకు తగ్గట్టుగా గోదాం లను సిద్ధం చేసుకోవాలన్నారు మిల్లింగ్ చార్జీలు గతంలో చాలా తక్కువగా ఉండేవని, వీటిని పెంచేందుకు క్యాబినెట్ సబ్ కమిటీ సిఫార్సు చేసిందని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మన కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రాకుండా చూడాలని అన్నారు.

సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ...

జిల్లా యంత్రాంగం సమన్వయంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.జిల్లా కలెక్టర్ ల బాధ్యతలు స్పష్టంగా తెలియజేసామని, ఏ ఇండ్లు మిస్ కాకుండా ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తి చేయాలని, షెడ్యూల్ రూపకల్పన, స్టీకర్, అవసరమైన సామాగ్రి సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ నియామకం జరగాలని, వీరికి జిల్లా స్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని, ప్రజల వివరాలకు గొప్యం పాటించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ఎన్యుమరేటర్లకు స్పష్టమైన ఆదేశాలు అందించాలని సీఎస్ సూచించారు.వీసీ అనంతరం

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ...

ప్రభుత్వ ఆదేశాల మేరకు సమగ్ర ఇంటింటి సర్వే ని పక్కాగా చేపట్టాలన్నారు.సర్వే కి వెళ్లే ఎన్యుమారేటర్ కి ఒక ఐడి కార్డు జారీ చేస్తామన్నారు.రేపు మండల స్థాయిలో ఎన్యుమారేటర్ లకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలన్నారు.ప్రభుత్వ నిర్దేశించే ఫైనల్ ఫార్మాట్ కి అనుగుణంగా సర్వే లో వివరాలను సేకరించాలన్నారు.ఈ వీసీ లో అదనపు కలెక్టర్ ఎం నగేష్,, ఆర్డివో లు, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, మెదక్ రమాదేవి, తూప్రాన్ జయచంద్ర రెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీరామ్, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు

## విలువలతో కూడిన జర్నలిజం కావాలి

**– కోహెడ ప్రెస్క్లబ్ అధ్యక్షుడిగా హరీష్ – ప్రధాన కార్యదర్శిగా జితేందర్**

కోహెడ మేజర్ న్యూస్ :సంచలనాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా సత్యమైన వార్తలకు జర్నలిస్టులు ప్రాధాన్యత ఇవ్వాలని సీనియర్ పాత్రికేయులు టీయూడబ్ల్యూజె రాష్ట్ర నాయకులు డాక్టర్ కోహెడ ప్రసాద్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు పున్నం రాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి గార్డెన్స్ ఆవరణ నిర్వహించిన కోహెడ ప్రెస్క్లబ్ రీజి. నెంబర్ 1051/2017 నూతన కార్యవర్గ ఎన్నికలు వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఏకగ్రీవంగా మండల ప్రెస్క్లబ్ అధ్యక్షుడిగా ముల్కల హరీష్ (సాక్షి రూరల్), ప్రధాన కార్యదర్శిగా కొంకటి జితేందర్ (నవతెలంగాణ)లతో పాటు కార్యవర్గాన్ని ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ, విలువలతో కూడిన జర్నలిజం నేటి రోజుల్లో అవసరమని స్పష్టం చేశారు. జర్నలిస్టులు ఐకమత్యంతో సంఘంగా ఏర్పడి నప్పుడే సమస్యల పరిష్కారం సులువవుతోందన్నారు. ఐజెయూకు అనుబంధంగా టి యు డబ్ల్యూ జె రాష్ట్ర కార్యవర్గం జర్నలిస్ట సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని ఆయన వివరించారు. రానున్న రోజులలో మండల కేంద్రంలో



కోహెడ ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే ఉపాధ్యాక్షులుగా వడ్డెపల్లి ప్రశాంత్ (వార్త), రాగుల సతీష్ (నవ్య న్యూస్), సహాయ కార్యదర్శి నంగునూరి కిరణ్ (పీపుల్స్ లీడర్), కోశాధికారిగా కెవై చారి, ప్రచార కార్యదర్శిగా వట్టిపల్లి శ్రీనివాస్రెడ్డి (సూర్య), కార్యవర్గ సభ్యులుగా ఎండీ.సర్వర్ (దిశ), గుర్రాల రాజేందర్రెడ్డి (నినాదం), పాము నాగరాజు (తెలంగాణతేజ)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సూరుకొంటి శ్రీనివాస్రెడ్డి (ఈనాడు), గౌరిట్యాల లక్ష్మణ్ (నమస్తే తెలంగాణ) తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**చిలపల్లిలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే**



పెద్ద శంకరంపేట్... మేజర్ న్యూస్ : రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు.. మంగళవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని చీలపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.. రైతులు పండించిన ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు.. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందన్నారు.. పార్టీలకు రహితంగా అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.. . పెద్ద శంకరంపేట మండల పరిధిలోని ఆయా గ్రామాలకు తండాలకు సిసి రోడ్లు రహదారి నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయిని మధు.. ఆర్ఎన్ సంతోష్ కుమార్.. అలుగుల సత్యనారాయణ.. నారా గౌడ్.. దాచ సంగమేశ్వర్.. జనార్ధన్ . పిఏసిఎస్ చైర్మన్ సంజీవరెడ్డి.. . పెరుమాండ్లు గౌడ్.. తాసిల్దార్ గ్రేసీ బాయ్ ఆర్ఐ శరణప్ప పిఏసిఎస్ సీఈఓ రవీందర్ ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

**చిలపల్లి పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే**

పెద్ద శంకరంపేట మండల పరిధిలోని చిలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులు పరిశీలించారు.. పాఠశాలలో తాగునీటి ఎద్దడి నెలకొందని పలు సమస్యలను ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు వివరించగా సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.. అనంతరం విద్యార్థులతో పలు అంశాలపై మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమార్. శ్రీనివాస్. ప్రమోద్ సంతోష్ ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# వానర సైన్యంతో ఎగేది ఎలా

**- పంటలన్నీ పాడు పాడు - పెంకుటిల్లు తుక్కు తుక్కు - గజ గజ వణుకుతున్న వృద్దులు, చిన్నపిల్లలు - ఆదమరిస్తే ఇక అంతే సంగతి - రోడ్లపై వాహనదారులకు తప్పని తిప్పలు - ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి - ఇండ్లలో చొరబడి నానా భీభత్సం**



మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : గ్రామాలలో నానా భీభత్సం సృష్టిస్తూ భయాందోళనలకు గురిచేస్తున్న వానర సైన్యం తో ఏగేది ఎలా అంటూ సర్వత్రా చర్చనీయాంశం అయింది.పంటపొలాల్లో పంటలను సైతం పాడు చేయడం వల్ల అన్నదాతలు అనేక అవస్థలు పడుతున్నారు.కోతుల బెడద తో అన్న దాతలు కొంత మంది పంట పొలాలను బీడుగా ఉంచుకునే పరిస్థితి నెలకొంది. మక్కకూరగాయ తోటల వంటి పంటలను సాగు చేయలేని దుస్థితి దాపురించింది. పెంకుటిల్ల పై ఎగరడం దూకడం వల్ల గూన పగిలి ఇండ్లన్ని పాడై పోతున్నాయి.ఇండ్లలో ఒంటరిగా వృద్దులు,మహిళలు, చిన్నపిల్లలు ఉంటే గజ గజ వణికే భయానక వాతావరణం ఉంటుంది. ఇండ్లలోకి చొరబడి నానా భీభత్సం చేస్తూ నిత్యావసర వస్తువులను పాడు చేసిన సంఘటనలు లేకపోలేదు. ఆదమరిస్తే ఇక అంతే సంగతి అన్నట్లుగా ఉంది. రోడ్లపై గుంపులు గుంపులుగా గుమికావడంతో వాహన దారులకు వెన్నులో జంకు మొదలవుతుంది.ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి ప్రజలను కోతుల బారి నుండి కాపాడాలని పలువురు కోరుతున్నారు.

# ఆర్ కే జిన్నింగ్ మిల్లు, పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర రవాణా, బి సి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: జిల్లా పరిధిలోని హుస్నాబాద్ నియోజకవర్గంలో మంగళ వారం రోజున రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యంటిచారు. ఇందులో భాగంగా పోతారం (ఎస్) లోని ఆర్ కే జిన్నింగ్ మిల్లు ( మీర్జాపూర్ రోడ్డు ) పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం పత్తి తేమ శాతాన్ని పరిశీలించి తూకం వేశారు. జిల్లా ప్రజలకు మంత్రి దీపావళి శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాటన్ కార్పొరేషన్ కేంద్ర ప్రభుత్వం నిర్దేశనలో కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ పర్యవేక్షణ లో దేశ వ్యాప్తంగా కాటన్ కొనుగోలు చేస్తున్నారనీ అన్నారు. పత్తి మద్దతు ధర పత్తి కొనుగోలు కేంద్రాలు కేంద్ర ప్రభుత్వం పర్యవేక్షణలో ఉంటాయనీ పేర్కొన్నారు. మౌలిక వసతుల కల్పన అడ్మినిస్ట్రేషన్ సహకారం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. కాటన్ కార్పొరేషన్ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు జాప్యం వల్ల రైతులకు నష్టం జరుగకుండా చూడాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 322 పత్తి కొనుగోలు కేంద్రాల్లో వెంటనే పత్తి కొనుగోలు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలనీ కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు విజ్ఞప్తి చేశారు. ఎక్కడ కూడా రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువగా అమ్ముకునే పరిస్థితి రాకూడదని అన్నారు. అన్ని రకాల మౌలిక సదుపాయాలు రైతులకు సంబంధించిన పత్తి కొనుగోలు క్రయ విక్రయాలు ఎక్కడ ఇబ్బంది పడకుండా కొనుగోలు కేంద్రాలు పెంచాలన్నారు. సెప్టెంబర్ వరకు పత్తి కొనుగోలు కొనసాగుతుందన్నారు. రైతులు ఎవరూ తొందరపడి తక్కువ ధరకు అమ్ముకొని నష్ట పోవద్దని సూచించారు. పత్తిలో తేమ శాతం 8 లోపు ఉంటే 7500 ధర ఉంటుందన్నారు. పత్తిమీర సంచులలో నింపుకు రావద్దనీ, ఓపెన్ గా ఆటోలో, ట్రాక్టర్, వ్యాన్ లో తీసుకురావాలాన్నారు. తేమ శాతాన్ని పాటించి ఆర్థికంగా ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర పొందాలన్నారు. ధాన్యం పత్తి కొనుగోలు కి సంబంధించి ఎక్కడ ఇబ్బంది కలగద్దని అన్ని రకాలుగా పర్యవేక్షణ చేయాలని అదికారులను కోరారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రతిరోజు ఎన్ని కేంద్రాలు ఓపెన్ అయ్యాయి ఎంత కొనుగోలు జరుగుతుందో వాటిని మానిటరింగ్ జరుగుతుందన్నారు.



రైతులకు ఎక్కడ ఇబ్బందులు కలిగకుండా స్థానిక నాయకులు ప్రభుత్వ అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. రైతులకు మద్దతుగా ఉండాలని స్థానిక నాయకులకు విజ్ఞప్తి చేశారు. వరి ధాన్యాన్ని సంబంధించి ఇప్పటికే కొనుగులు కేంద్రాలు ప్రారంభం అయ్యాయనీ కోనుగోలు వేగంగా జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల దగ్గర సేకరించిన వడ్ల పేరు మీద 20 వేల కోట్ల విలువైన ధాన్యం ఇవ్వక డబ్బు కట్టక పెండింగ్ లో ఉందన్నారు. ధాన్యం కొనుగోలుపై మిల్లర్ల కేటాయింపు జరగలేదన్నారు.. జీరో ద్యూ ఉండి ప్రభుత్వానికి మంచిగా చెల్లించిన వారి కేటాయింపు జరుగుతుందన్నారు. మిల్లర్ల కేటాయింపు తో పాటు 60-70 శాతం మంచిగా చేసి వారికి 10 శాతం బ్యాంక్ గ్యారెంటీ అవకాశం ఇస్తున్నామని ప్రకటించారు. డిఫాల్ట్ ఉన్న మిల్లర్లకు ధాన్యం కేటాయింపు చేయడం లేదన్నారు. పార్టీలకు అతీతంగా రైతులకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మను చౌదరి తో పాటు ముఖ్య నేతలు, రైతులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను కలిసిన అదనపు కలెక్టర్ మెంచు నగేష్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ గా నియమితులైన మెంచునగేష్ మంగళవారం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ .మెంచు నగేష్ మాట్లాడుతూ జిల్లా సమర్థవంతమైన పాలనలో కలెక్టర్ గారి సూచనలు సలహాలు పాటిస్తూ వివిధ శాఖల అధికారుల సమన్వయంతో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసేందుకు విశేష కృషి చేస్తానని తెలిపారు. అనంతరం నర్సాపూర్ ఆర్డీవో గా బాధ్యతలు స్వీకరించిన మహిపాల్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. అదనపు కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన .మెంచు నగేష్ కు జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారులు సిబ్బంది పూల బొకేలు శాలువాలతో శుభాకాంక్షలు తెలిపారు.



## డ్రగ్ ఫ్రీ మెదక్ గా మార్చుదాం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకొని మెదక్ ను డ్రగ్ ఫ్రీ మెదక్ గా మార్చాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో మరియు పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి డ్రగ్ అబ్యూస్ ఇన్ యూత్ అనే శిక్షణ కార్యక్రమాన్ని పాఠశాల విద్యాశాఖ వారు విజయవంతంగా శిక్షణ కార్యక్రమం పూర్తి చేసుకున్నారు. మంగళవారం యాంటీ డ్రగ్ సోల్జర్ పోస్టర్ను మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతులమీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం మహమ్మారిగా మారిందని , దీని ద్వారా యువత వారి జీవితాలను మరియు వారి కుటుంబాలను సర్వనాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ డ్రగ్ సమస్యను అరికట్టాలంటే కేవలం పోలీస్ వ్యవస్థ మాత్రమే కాకుండా వారితో పాటుగా వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, సమాజంలో ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకొని మాఫియాను అరికట్టాలని తెలియజేశారు.
డ్రగ్ సరఫరా చేసేవారు, తీసుకున్న వ్యక్తులు, మీ ఏరియాల్లో తారసపడినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి తెలియజేయాలని, మెదక్ ను డ్రగ్ ఫ్రీ మెదక్ గా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాధా కిషన్, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి సతీష్ కుమార్, రాకేష్ కుమార్ పాల్గొన్నారు.

## ఆదునిక వ్యవసాయ మార్కెట్ గోదాంను సందర్శించిన

### : జిల్లా కలెక్టరు మను చౌదరి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని హుస్నాబాద్ పట్టణంలోని ఆధునిక వ్యవసాయ మార్కెట్ గోదాంను జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి మంగళ వారం రోజున క్షేత్ర స్థాయిలో సందర్శించారు. వడ్ల కోనుగోలు కేంద్రాలు ప్రారంభమైన తర్వాత లారీలలో సెంటర్ల నుండి వరిధాన్యం గోదాం కు వచ్చిన వెంటనే దిగుమతి చేసుకోవాలని ఎంఎల్ఎస్ పాయింట్ ఇంచార్జి ఎండి. జైనులోద్దీన్ కి తెలిపారు. ఈ ఎఎంసి గోదాంలో మొత్తం 6షెడ్ లకు 1షెడ్ మాత్రమే ఖాళీ గా ఉన్నదని అందులో వరి బస్తాలు వెస్తున్నారని 5షెడ్ లలో ఎమున్నాయో వివరాలు అందించాలని సుచించారు. ధాన్యం ఎక్కువగా వచ్చే సూచనలు కనిపిస్తున్నందున షెడ్ లను సరిపడినన్ని కాలిగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లారీలలో తేమశాతం కోలిచే యంత్రంతో వడ్ల తేమశాతం చెక్ చేశారు. గోదాంలో ధాన్యం నిలవచేయడానికి అన్ని సేఫ్టి మెథడ్స్ పాటించాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ రామ్మూర్తి, తహసిల్దార్ రవీందర్ తదితరులు ఉన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన

### పాఠశాల కరస్పాండెంట్ చంటి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని కుకునూర్ పల్లి మండల కేంద్రంలోని సెయింట్ ఆన్స్ స్కూలు పాఠశాల కరస్పాండెంట్ చంటి మంగళ వారం రోజున దీపావళికానుకగా పాఠశాలలో పని చేస్తున్న



అటెండర్లకు,క్లీనర్లకు, ఆయమ్మలకు,డ్రైవర్లకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 వస్తువులతో కూడిన నిత్యవసర వస్తువులను వారికి దీపావళి కానుకగా అందించడం జరిగి%శీ%దని అన్నారు. ఏ సంస్థకైనా క్రింది స్థాయి ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తే ఆ సంస్థ ఉన్నత శిఖరాలకు చేరుకుంటుంది తెలిపారు. యాజమాన్యం బ్రతుకుతూ నలుగురిని బ్రతికించేవే ప్రైవేటు పాఠశాలనీ చెప్పారు. దీపావళి అంటే జీవితాలలో వెలుగులు రావటం కడుపునిండా భోజనం చేయడం, ఆకలి కడుపుకి బుక్కెడు బువ్వ అందించటమని అన్నారు. దీపావళి పర్వదినాన విద్యార్థులు అనవసరమైనటువంటి ఖర్చులను పెట్టుకోకుండా పొదుపు చేసుకోవాలని సూచించారు. టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాలకి దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక విలువలు మానవ సంబంధాలు ఇతరులకు సహాయం చేసే గుణాలు నేర్పించాలని పిలుపు ఇచ్చారు .సమాజంలో చిన్న చిన్న పిల్లలే డ్రగ్స్ కి అలవాటు అవుతున్నారని అటువంటివారిని గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సరోజినీ నాయుడు, ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో పోస్టర్‌నీ

### ఆవిష్కరించిన ఎఃమ్మెల్యే సంజీవరెడ్డి



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండల పరిధిలోని చీలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో పోస్టర్ ను నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆవిష్కరించారు... తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ అనే పదం వినపడకుండా చేయాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టిందని వివరించారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్స్,హెల్పర్ల సమస్యలను పరిష్కరించాలి

## పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీకి వినతి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం శాసనసభ్యుడు, పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి సిఐటియు రంగారెడ్డి జిల్లా నాయకుడు శోభన్, శేరిలింగంపల్లి కార్యదర్శి కొంగరి కృష్ణ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్ వాడీ టీచర్స్, హెల్పర్స్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అంగన్ వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్, మినీ టీచర్లకు సక్రమంగా ప్రతినెల జీతాలు వచ్చేలా చూడాలని కోరారు. అంగన్ వాడి కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మించే విధంగా బడ్జెట్ కేటాయించాలని కోరారు. మినీ అంగన్వాడి సెంటర్లను ప్రభుత్వం ప్రధాన కేంద్రంగా గుర్తించినప్పటికీ టీచర్లకు రావాల్సిన జీతభత్యాలు సకాలంలో వచ్చే విధంగా చూడాలన్నారు.అంగన్వాడి కేంద్రాలకు అద్దె భవనాలకు ప్రభుత్వం రూ.3 వేలు ఇస్తుంది కానీ హైదరాబాద్ నగరంలో అద్దె భవనాలు రూ.10,000 ఉన్నాయని, మిగిలిన అద్దె డబ్బులు టీచర్లు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కాగా గదుల కిరాయిలను పెంచే విధంగా చూడాలని కోరారు. అంగన్వాడీ టీచర్లకు, హెల్పర్లకు, మినీ టీచర్లకు డబల్ బెడ్ రూములు వచ్చే విధంగా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు నాగమణి, శ్రీలత, టీచర్లు లక్ష్మి, ప్రవీణ ,లక్ష్మీకాంతం, జ్యోతి, ప్రవీణ, తయార్ ఉన్నిసా తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి : గూడ ఐలయ్య గౌడ్



కొంపల్లి మేజర్ న్యూస్ : జిహెచ్ఎంసి పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు, లేదా డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలి ఐఎన్టియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం జగదిరిగుట్టలోని వివిధ డివిజన్లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులతో కుత్బుల్లాపూర్ సర్కిల్ ఐఎన్టియుసి అధ్యక్షులు ఏం జనార్దన్, గూడ ఐలయ్య గౌడ్ లు కలిసి కార్మికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జిహెచ్ఎంసి కమిషనర్లు, జోనల్ కమిషనర్లు ఇల్లు లేని పారిశుద్ధ కార్మికులను గుర్తించి వారికి ఇళ్లను కేటాయించాలని కోరారు. కరోనా సమయంలో పరిశుద్ధ కార్మికులు అద్దె ఇంటిలో ఉండి అనేక సమస్యలు ఎదుర్కొన్నారని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు పారిశుద్ధ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లలో వాట కేటాయించాలని వారికి ఇంటిని ఇవ్వాలని కోరారు. పారిశుద్ధ కార్మికుల ఇండ్ల కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తి, రాష్ట్ర అధ్యక్షులు గుంజ శీను ఆధ్వర్యంలో కలిసి అర్జి చేయనున్నట్లు వారు తెలియజేశారు.

# బీజేపీ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి : మల్లారెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : బీజేపీ సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని, బీజేపీ సభ్యత్వ నమోదుకు మంచి స్పందన లభిస్తున్నదని బిజెపి జిల్లా ఇన్చార్జి అధ్యక్షులు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డా.ఎస్. మల్లారెడ్డి అన్నారు. మంగళవారం బౌరంపేట ఇందిరమ్మ కాలనీలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిజెపి జిల్లా ఇన్చార్జి అధ్యక్షులు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డా.ఎస్. మల్లారెడ్డి విచ్చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పలువురికి సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు స్థాయిలో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు, దేశ ప్రగతికి పార్టీ కార్యకర్తల సమర్థవంతమైన సహకారాన్ని అందించే ఉద్యమం ఇది అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జిల్లా కోశాధికారి పీసరి కృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మల్లారెడ్డి, గోటికే శివ, అందే అశోక్, నాగ శేషు, గుడ్ల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞానదీపమే 'దీపావళి'- ఆధ్యాత్మికవేత్త డాక్టర్ పి.లలితవాణి



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : ఆధ్యాత్మికవేత్త డాక్టర్ పి.లలితవా ణి(విద్యానగర్, రచయిత, రిటైర్డ్ ప్రిన్సిపాల్ చేవెళ్ళప్రభుత్వ డిగ్రీకళాశాల) దీపావళిపై పలు ఆధ్యాత్మిక అంశాలను తెలిపారు. "ప్రకాశించేది,ప్రకాశింపచేసేది దీపం.వెలుగున్న చోట చీకటి ఉండదు. చీకటి-నిరాశకు అజ్ఞానికి చిహ్నం, వెలుగు -ఆనందానికి,జ్ఞానానికి సంకేతం" అని డా.లలితవాణి పేర్కొన్నారు.'అంధకాం లేనిచోట అజ్ఞానము ఉండదు.జ్ఞానదీపం నిరంతరం ప్రకాశిస్తూనే ఉంటుంది. ఆ దీపప్రకాశనమే దీపావళి'-అని లలితవాణి తెలిపారు.అసలు నరకాసుర సంహార సందర్భమే కదా దీపావళి పర్వ ఉత్సాహం.జీవుల పాపఫలితమే 'నరక'(లోక)ప్రాప్తి .నరకుని చంపినవాడు శ్రీకృష్ణపరమాత్ముడు.మనలోని 'నరక'మనే రాక్షసుని -అంటే సర్వపాప ఫలితాన్ని నశింపచేసే వాడు పరమత్మ-అని డా.లలితవాణి సందేశమిచ్చారు.పరపీడన గుణాన్ని తుడిచి వేయటమే పాపచింతనను తొలగించడమే పరోపకార జ్యోతిని వెలిగించడమే దీపావళి-అని లలితవాణి పేర్కొన్నారు.మన పండుగలలో ప్రతి ఒక్క దానిలోను లౌకికార్థం, అంతరార్థం ఉంటాయి. తద్వారా లోకశాంతి సాధ్యమవుతుంది.దీపంలో ముఖ్యంగా మూడు రంగులుంటాయి.అవి-తెలుపు(సరస్వతికి ప్రతీక), నీలం(లక్ష్మికి ప్రతీక), ఎరుపు(దుర్గకి ప్రతీక).ఈ మూడు రంగుల కలయికే పసుపురంగు(త్రిమాతల కలయిక-ఆదిపరాశక్తికి ప్రతీక).సత్వ,రజస్తమో గుణాల రూపాలుగా ఈ మూడురంగులను భావించవచ్చు-ఇలా దీపం పరామార్థాన్ని డా.లలితవాణి సమ్మోహనంగా తెలిపారు.అందుకే నిత్యం దీపారాధన చేయాలని వేదోక్తి.మనసును ప్రమిదగా చేసి భక్తిని నూనెగా పోసి,ఆత్మను వత్తిగా చేసి జ్ఞానాన్ని వెలిగించాలనే సందేశం ఈ దీపారాధనలో ఉందని, ఆత్మజ్యోతి వెలిగి మనోనేత్రంలో దైవసాక్షాత్కారం కావడమే 'దీపావళి' పవిత్ర లక్ష్యమని డా.లలితవాణి తెలిపారు.

## 2023 - 24 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలల పరీక్ష ఫలితాలు విడుదల



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే 13 ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాలలు, కళాశాలల్లో 2023 - 24 విద్యా సంవత్సరానికి గాను ఈ ఏడాది జూలైలో నిర్వహించిన డిప్లమా సర్టిఫికెట్ కోర్సులకు వివిధ అంశాలలో నిర్వహించిన వార్షిక పరీక్షల ఫలితాలను మంగళవారం విశ్వవిద్యాలయం విడుదల చేసింది. వర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య వెలుదండ నిత్యానందరావు ఫలితాలను ప్రకటిస్తూ ఉత్తీర్ణులైన విద్యార్థులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులు తమ ఫలితాలను తెలుగు విశ్వవిద్యాలయం వెబ్సైట్ www.teluguuniversity.ac.in ... లేదా...www.manabadi.ci.inలలో కూడా వీక్షించవచ్చని వర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య కోట్ల హనుమంతరావు తెలిపారు.



**గుడి నిర్మాణం** ముత్యాలమ్మగుడి సికింద్రాబాద్ కుమ్మరిబస్తీ పునర్మిర్మాణపు పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. పోలీసుల రక్షణగా పహారా కొనసాగుతుంది. **-ముషీరాబాద్,మేజర్న్యూస్**



కాప్రా,మేజర్ న్యూస్.. ఎఎస్ రావు విజ్ఞాన వేదిక,విజ్ఞాన దర్శిని అధ్వర్యంలో మంగళవారం హెచ్ బికాలనీ పేజ్-2 గ్రౌండ్ లో సెయింట్ పాల్స్ పాఠశాల విద్యార్థులకు డాక్టర్ ఎఎస్ రావు జీవిత చరిత్ర చిత్రాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పోరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ ఎఎస్ రావును నేటి తరం విద్యార్థులు అదర్శంగా తీసుకోవాలని ఆయన సేవలను కోనియాడారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నసీమా,పాఠశాల నిర్వహాకులు సత్యారెడ్డి,విజ్ఞాన దర్శని ఎఎస్ రావు విజ్ఞాన వేదిక నిర్వహాకులు రమేష్,ఎఎస్ రావు విజ్ఞాన వేదిక అధ్యక్షులు యాదగిరి,హెచ్ బికాలనీ పేజ్-2 అధ్యక్షులు వెంకటాచారి,స్థానిక నాయకులు జగదీశ్,వెంకటేష్,చంద్రమోహన్,నరేందర్ రెడ్డి లతో పాటు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# హిమాయత్ నగర్‌లో శరవేగంగా సాగుతున్న నూతన సిసి రోడ్ల నిర్మాణ పనులు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్ డివిజన్లో ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆదేశాల మేరకు నూతన సిసి రోడ్లు, డ్రైనేజ్ ,వాటర్ వర్క్స్ పై కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ ప్రత్యేక దృష్టి సారించారు. మంగళవారం బగ్గిఖానా, ఓల్డ్ కమేలా బస్తీలలో నూతన సీసీ రోడ్ల నిర్మాణం కొరకు జిహెచ్ఎంసి అధికారులతో కలిసి కొలతలు తీసుకున్నారు. దశాబ్దాల క్రితం వేసిన రోడ్లు గుంతలు పడి ప్రజాజీవనం అస్తవ్యస్తంగా మారడంతో రోడ్ల నిర్మాణం పై కార్పొరేటర్ ప్రత్యేక దృష్టి సారించారు. డివిజన్ ను సిసి రోడ్లతో సుందరీకరించాలనే ధ్యేయంతో ప్రతి బస్తీని కలియ తిరుగుతూ ప్రజల విజ్ఞప్తుల మేరకు రోడ్లను నిర్మిస్తున్నారు. ఈ తరుణంలో అధ్వానంగా మారిన డ్రైనేజీ వ్యవస్థను సైతం పునర్నిర్మాణం చేస్తూ సమస్యలకు పరిష్కారం చూపుతున్నారు. జిహెచ్ఎంసి, జలమండలి అధికారులను డివిజన్లో సంయుక్త పర్యటనలు చేయిస్తూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు పోతున్నారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ ను ఒప్పించి డివిజన్లో అభివృద్ధి పనులను శరవేగంగా చేపడుతూ సమస్యలు లేని డివిజన్ గా హిమాయత్ నగర్ ను కార్పొరేటర్ తీర్చిదిద్దుతున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను అధికారులకు తెలియపరుస్తూ వినూత్న పంథాలో పరిష్కారం చూపుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే సహకారంతో డివిజన్ ను అభివృద్ధి పథంలో నడిపించడమే తన ధ్యేయంగా కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఏ ఈ చంద్రశేఖర్, వర్క్ ఇన్స్పెక్టర్ రాము, కాంగ్రెస్ నాయకులు పూర్ణచంద్రరావు, నదీమ్, అశ్విన్, రవీందర్, సంతోష్, గోపి, యాదగిరి, మహేష్, కుమార్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సినీ కార్మికులకు దీపావళి బోనస్‌లు చెల్లించాలని లేదంటే ఆందోళనలు చేస్తాం

## యూనియన్ రాష్ట్ర కార్యదర్శి అరుణ్

బాలానగర్ మేజర్ న్యూస్ : సినీ థియేటర్లలో పనిచేసే కార్మికులకు దీపావళి పండుగలోపు ప్రతి కార్మికులకు బోనస్ చెల్లించాలని, లేదంటే సినిమా థియేటర్ల వద్ద ఆందోళన చేస్తామని తెలంగాణ సినిమా థియేటర్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి అరుణ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1965 బోనస్ చట్ట ప్రకారం కార్మికులందరికీ బోనస్ చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. పర్మినెంట్ క్యాజువల్, ఫిక్స్, కాంట్రాక్ట్ కార్మికులందరికీ కచ్చితంగా బోనస్ చెల్లించాలని చట్టం చెబుతుందన్నారు. సంవత్సరంలో 30 రోజులు పని చేసిన వారికి 30 రోజులు పని చేస్తే బోనస్ చెల్లించాలని ఆయన అన్నారు. కానీ పివిఆర్ ఐనాక్స్, ఏషియన్ సినిమాస్, మిరాజ్ మల్టీప్లెక్స్, సినీ పోలీస్ మల్టీప్లెక్స్, మూవీ టైం సినిమాస్ మరియు సింగిల్ థియేటర్స్ లలో బోనస్ లు ఇవ్వడం లేదని, ఇది ఏమాత్రం మంచి పద్ధతి కాదని ఆయన హెచ్చరించారు. బోనస్ చెల్లించడానికి లాభనష్టాలకు సంబంధం లేదని అన్నారు. సినిమా థియేటర్లలో పెద్ద సినిమాలు రిలీజ్ అయినప్పుడు టికెట్ ధరలు పెంచి క్యాంటీన్ లో రేట్లు పెంచి ప్రేక్షకుల నుంచి అధికంగా డబ్బులు వసూలు చేస్తూ లాభదాయకంగా రెండు వారాలపాటు లాభాలతో థియేటర్లు నడుస్తాయని, లాభాలు వచ్చినప్పుడు కార్మికులకు ఏమైనా వాటా ఇస్తారా లేదు కదా? బోనస్ ఎగ్గొట్టడం కోసం థియేటర్ యజమాన్యాలు థియేటర్లు నష్టాలలో ఉన్నాయని చెప్తున్నారు. లాభాలు లేకున్నా కూడా కచ్చితంగా బోనస్ చెల్లించాలని చట్టంలో ఉందని ఆయన అన్నారు. థియేటర్లలో కార్మికుల శ్రమ



దోపిడీ దోచుకోవడం తప్ప వేరే ఆలోచన లేదని పర్మినెంట్ కార్మికులతో సహా అన్ని రకాల కార్మికులకు కచ్చితంగా బోనస్ చెల్లించాలని అన్నారు. బోనస్ చెల్లించకుండా కాలయాపన చేయడం దుర్మార్గమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోనే పెద్ద పండుగలు దీపావళి దసరా అని అన్నారు. ఇటువంటి పండుగలు కూడా బోనస్ చెల్లించకపోవడం విచారకరమని, బోనస్ ఇవ్వని థియేటర్ల ముందు దసరా, దీపావళి తర్వాత పెద్ద ఎత్తున కార్మికులను ఒకటి చేసి థియేటర్ల ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఏ థియేటర్ కార్మికుని కైనా బోనస్ రాణిపక్షంలో తెలంగాణ సినిమా థియేటర్ ఎంప్లాయిస్ యూనియన్ సంప్రదించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మారన్న, రాష్ట్ర కార్యదర్శి అరుణ్, వైస్ ప్రెసిడెంట్ పుల్లారావు ఇతర కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా 9వ ఆయుర్వేద దినోత్సవం



హైదరాబాద్, మేజర్ న్యూస్ : భారత ప్రభుత్వం వారి ఆయుష్ మంత్రిత్వ శాఖ కు చెందిన సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ ఆయుర్వేద సైన్సెస్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ హైదరాబాద్ లో 9వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని ధన్వంతరి జయంతి ని మంగళ వారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సంవత్సరపు 9వ ఆయుర్వేద దినోత్సవం థీమ్ ప్రపంచ ఆరోగ్యంలో నూతన ఆయుర్వేద ఆవిష్కరణ పై అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గత 20 రోజులుగా మెడికల్ క్యాంపులను నిర్వహించడం, ఆయుర్వేద వైద్యం యొక్క గొప్పతనం గురించి స్కూల్ పిల్లలకు సీనియర్ సిటిజనులకు మొదలైన వారికి అవగాహన కార్యక్రమాలను సంస్థ ద్వారా నిర్వహించడం జరిగింది. తొమ్మిదవ ఆయుర్వేద దినోత్సవమును పురస్కరించుకొని సంస్థ నందు ధన్వంతరి హోమం ఆయుర్వేద ఔషధ మొక్కల వితరణ ఆయుర్వేద పోషకాహార వితరణ, ఆయుర్వేద బ్రోచర్స్ కరపత్రాల ద్వారా వీడియోల ద్వారా, ఉపన్యాసం ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సంస్థ తరపున ఔషధ మొక్కల వితరణను నేషనల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యునాని మెడిసిన్ ఫర్ స్కిన్ డిజార్డర్స్, హైదరాబాద్, తెలంగాణ మెడిసినల్ ప్లాంట్ బోర్డ్ హైదరాబాద్ ల సహకారంతో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ బోర్డు కాలనీ వాసులు, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు, డాక్టర్. యూనిస్ ఇఫ్తికార్ మున్షి, ఇన్ ఛార్జి డైరెక్టర్ మరియు డా. మొహమ్మద్. కాషిఫ్ హుస్సేన్, రీసెర్చ్ ఆఫీసర్ (వృక్షశాస్త్రం)





నేషనల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యునాని మెడిసిన్ ఫర్ స్కిన్ డిజార్డర్స్, ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ నెహ్రూ మెమోరియల్ హై స్కూల్– మలక్ పేట,శ్రీ వెంకటేశ్వర జూనియర్ కాలేజ్ ఆఫ్ కామర్స్,

దిల్షుక్ నగర్ మార్నింగ్ స్టార్ హై స్కూల్– గడ్డి అన్నారం, యువ అకాడమీ– దిల్ షుకు నగర్, సమగ్న మాంటిసోరి స్కూల్ –మాధవ నగర్ కు చెందిన విద్యార్థిని విద్యార్థులు ప్రిన్సిపాల్ టీచర్స్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ ,ఇన్ ఛార్జ్ డాక్టర్ గోలి పెంచల ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ కు చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి





హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎండీ కృష్ణా యాదవ్, సెక్రటరి మహమ్మద్ అబ్దుల్ ఖాదర్.. కార్మిక శాఖ కమిషనర్ కృష్ణ ఆదిత్య, జలమండలి ఎండీ అశోక్ రెడ్డిని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హైదరాబాద్ జిల్లా టీజీవోల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఇందుకు తమ సహకారం అందిస్తామని అధికారులు తెలిపారు. ప్రభుత్వ పథకాల ఫలాలను సామాన్యులకు అందేలా కృషి చేయాలని కోరారు.

# సీసీ రోడ్డు అభివృద్ధి పనుల పర్యవేక్షణ



హయత్ నగర్, మేజర్ న్యూస్ః ఎల్బీనగర్ నియోజకవర్గంలోని మన్సూరాబాద్ డివిజన్ ఆగమయ్య నగర్ కాలనీలో రూ.19 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు అభివృద్ధి పనులను జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి మంగళవారం కాలనీ వాసులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా డివిజన్ అభివృద్ధి విషయంలో స్పష్టమైన అవగాహనతో ఎక్కడ రాజీ లేకుండా ముందుకెళ్తున్నామన్నారు. కాంట్రాక్టర్ అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు చేపట్టాలని, లేని యెడల చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ శాఖ డబ్బ్యూఐ సీతారాం, కాలనీ వాసులు జనార్దన్ రెడ్డి, కుదిరంబోస్, ఆంజనేయులు, ముక్రం భాయ్, శ్రీరాములు, బాలరాజు, వెంకటాచారి, కృష్ణారెడ్డి, భాస్కర్ రావు పాల్గొన్నారు.

# శ్మశాన వాటికలో వసతులు కల్పించండి



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ లోని ముస్లిం శ్మశానవాటికలో వసతులు కల్పించండని హయత్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ మైనారిటీ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్, యువజన నాయకుడు మహమ్మద్ సల్మాన్ మంగళవారం డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్మశానవాటిక లో బోర్, విద్యుత్ స్తంభాలు, ప్రహరీతో పాటు తదితర సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. స్పందించిన కార్పొరేటర్ వారం రోజుల్లో అధికారులతో కలిసి సందర్శించి చేపట్టాల్సిన పనుల గురించి పరిశీలిస్తానని హామీ ఇచ్చారు.

# దేశీయంగా స్టంట్ లు తయారు చేయడం వల్ల గుండె ఆపరేషన్ల ఖర్చు తగ్గుతుంది



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...రాష్ట్రంలో గుండె ఆపరేషన్లకు సంబంధించి స్టంట్లను తయారుచేసి సహజ ఆనంద్ మెడికల్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు కావడం రాష్ట్రానికే గర్వకారణం అని రాష్ట్ర ఐ టి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ లు అన్నారు. ధన్వాంతరి జయంతి 9వ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం డిల్లీ లో ప్రారంభించిన ఆయుష్మాన్ భారత్ పి ఏం జన్ ఆరోగ్య యోజన కార్యక్రమానికి సుల్తాన్పూర్ మెడికల్ డివైస్ పార్కు , సహజ ఆనంద్ మెడికల్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ లో ఏర్పాటుచేసిన దృశ్యమాధ్యమం ద్వారా వారు హాజరైనారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో టిఎస్ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి , టి జి ఐ ఐ విష్ణువర్ధన్ రెడ్డి సీఎంవో కార్యాలయ అధికారి అజిత్ రెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు లతో కలిసి మంత్రులు శ్రీధర్ బాబు దామోదర రాజనర్సింహ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సహజానంద్ టెక్నాలజీ ప్రైవేట్ సంస్థ గుండె ఆపరేషన్లలో కీలకమైన స్టంట్లను తయారుచేయునట్లు మంత్రులు తెలిపారు. దేశీయంగా స్టంట్ లు తయారు చేయడం వల్ల గుండె ఆపరేషన్ల ఖర్చు భారీగా తగ్గుతుంది అన్నారు. ఇలాంటి పరిశ్రమ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెడికల్ డివైస్ పార్కులో ఏర్పాటు కావడం రాష్ట్రానికి గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి, సహజానంద్ మెడికల్ టెక్నాలజీ ఏం డి,ఎస్ హెచ్ ధీరజ్ లాల్ కోటడియా, పరిశ్రమల శాఖ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. పరిశ్రమల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ, కుల అంశాలపై సర్వేకు

## అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ, కుల అంశాలపై సర్వేకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం లో ఇంటింటి సర్వే కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత, తహసీల్దార్లు , మునిసిపల్ కమిషనర్లు , మండల పరిషత్ అధికారుల తో వీడియో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర సర్వే నవంబర్ లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సర్వే కోసం ఎమ్యూనేటర్లు, ఎమ్యూనేటర్ల బ్లాక్, హౌస్ లిస్టింగ్ ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. మండలం వారీగా ఎం.పి.డి.ఓ లు,తహసీల్దార్లు ఎమ్యూనేటర్ల ఎంపికను శ్రద్ధతో జరిపి, వారి వివరాలను బ్లాక్ వారీగా అందజేయాలని ఆదేశించారు. మున్సిపల్ పరిధిలో అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించి,అవసరమైన చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్లకు ఆదేశించారు. రెవెన్యూ గ్రామాలు, గ్రామ పంచాయతీలలో విలీనం కావడంలో ఎదురవుతున్న సమస్యల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. డిజిటలైజేషన్ కోసం డేటా ఎంట్రీ ఆపరేటర్లను కూడా ఏర్పాటు చేయాలన్నారు. సర్వే నిర్వహణ కోసం ఎమ్యూనేటర్లకు సంబంధించిన ప్రత్యేక శిక్షణను ట్రేనర్స్ ఆఫ్ ట్రేనర్స్ ద్వారా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.సర్వే పనిని వేగంగా మరియు విజయవంతంగా పూర్తి చేయడానికి అత్యుత్తమ ఎమ్యూనేటర్లను ఎంపిక చేయాలని, అవసరమైతే అదనంగా ఎమ్యూనేటర్లు కూడా సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.ప్రతి తహసీల్దార్,ఎం.పి.డి.ఓ దగ్గర గ్రామ పంచాయతీలు, మునిసిపాలిటీల నివాస స్థలాల మ్యాప్లు, హౌస్ లిస్టింగ్ ఫార్మాట్, 57 ప్రశ్నల ఫార్మాట్, సర్వే పూర్తి అయిన ఇంటిపై అతికించు స్టిక్కర్ అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఈ సర్వే అన్ని ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తుందని, ఎటువంటి తప్పులు లేకుండా, ఎంత త్వరగా సాధ్యమైతే అంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. 2011 జనాభా గణన అనుసారంగా ఎన్యూమరేషన్ బ్లాక్ లను ఏర్పాటు చేసుకోవాలని, కొత్తగా ఏర్పడిన కాలనీలు ఉంటే బ్లాక్ లను అప్ డేట్ చేసుకోవాలని అన్నారు. 150 కుటుంబాలకు ఒకరు చొప్పున ఎన్యుమరేటర్లకు నియమించాలని, పది మంది ఎన్యుమరేటర్లకు ఒకరు చొప్పున సూపర్వైజర్లను సర్వే ప్రక్రియ పర్యవేక్షణ కోసం గుర్తించాలన్నారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు రెమ్యూనరేషన్ చెల్లించడం జరుగుతుందన్నారు. ఏ ఒక్క కుటుంబం సైతం మినహాయించబడకుండా ప్రతి ఎన్యుమరేషన్ బ్లాక్ లో ఇంటింటి సర్వే జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మండలం వారీగా ఎంత జనాభా ఉంది, ఎంత మంది ఎన్యూమరేటర్లు, ఎంత మంది సూపర్ వైజర్ లు, మున్సిపల్ పరిధిలో ఎన్ని వార్డులు ఉన్నవి, ప్రస్తుతం వార్డు వారి గా ఎలా చేస్తున్నారని, మున్సిపల్ కమీషనర్ లు, ఏం పి డి ఓ లను పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ లు పి పి టి ద్వారా సర్వే ఏవిధంగా చేయాలన్నది అందరికి అవగాహనా కల్పించారు.ఈ వీడియో సమావేశంలో స్థానిక అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ట్రయినింగ్ కలెక్టర్ మనోజ్, జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, సి పి ఓ బాలసౌరి , ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి, ఎం పి డి ఓ లు, తహసీల్దార్ లు మునిసిపల్ కమీషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు విస్తృత ఏర్పాట్లు

## కలెక్టర్లకు దిశానిర్దేశం చేసిన డిప్యూటీ సీఎం, మంత్రులు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణకై ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం క్షేత్రస్థాయిలో విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క సూచించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి, సందీప్ కుమార్ సుల్తానియా లతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లతో సమీక్ష జరిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్ష్యాలు, విధివిధానాలు, కార్యాచరణ గురించి వివరిస్తూ, సర్వే విజయవంతానికి చేపట్టాల్సిన చర్యలపై మార్గనిర్దేశం చేశారు. ఎంతో ప్రాధాన్యతతో కూడిన ఈ కార్యక్రమంలో అందరిని భాగస్వాములు చేస్తూ సర్వేను సమగ్రంగా జరిపించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి దోహదపడాలన్న సమున్నత ఆశయంతో ప్రభుత్వం ఈ సర్వేను చేపడుతోందని అన్నారు. సర్వే కోసం ఆయా బ్లాక్ ల వారీగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను గుర్తించాలన్నారు. 2011 జనాభా గణన అనుసారంగా ఎన్యూమరేషన్ బ్లాక్ లను ఏర్పాటు చేసుకోవాలని, కొత్తగా



ఏర్పడిన కాలనీలు ఉంటే బ్లాక్ లను అప్ డేట్ చేసుకోవాలని అన్నారు. 150 కుటుంబాలకు ఒకరు చొప్పున ఎన్యుమరేటర్లకు నియమించాలని, పది మంది ఎన్యుమరేటర్లకు ఒకరు చొప్పున సూపర్వైజర్లను సర్వే ప్రక్రియ పర్యవేక్షణ కోసం గుర్తించాలన్నారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు రెమ్యూనరేషన్ చెల్లించడం జరుగుతుందన్నారు. ఏ ఒక్క కుటుంబం సైతం మినహాయించబడకుండా ప్రతి ఎన్యుమరేషన్ బ్లాక్ లో ఇంటింటి సర్వే జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు.

# భూగర్భ జలాల వృద్ధి అందరి బాధ్యత

## జిల్లా జల అధికారి సతీష్ యాదవ్




చేగుంట: మేజర్ న్యూస్: భూగర్భ జలాల పెంపుదల ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా భూగర్భ జల అధికారి సతీష్ యాదవ్ అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో భూగర్భ జలాల నిర్వహణ, పెంపుదలపై అవగాహన సదస్సు మండల అభివృద్ధి అధికారి చిన్నారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ నీటి పొదుపు పై ప్రతి ఒక్కరు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. భావితరాల కోసం, ప్రస్తుత అవసరాల కోసం నీటి నిర్వహణ, పొదుపుపై ప్రజలంతా తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామపంచాయతీల ద్వారా గృహ నిర్మాణానికి పొందే అనుమతి లో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు నిర్మించాలన్న నిబంధన ఉండాలన్నారు. వాన నీటిని భూమిలో ఇంకించేందుకు ప్రభుత్వం అనేక విధాలైన చర్యలు తీసుకుంటుందన్నారు. వ్యవసాయ పొలాల వద్ద సైతం నేటి పొదుపు గుంతల ద్వారా పంటల సాగు నిర్వహించడం వల్ల నీటి పొదుపు తో పాటు పంటలు బాగా పండుతాయి అని తెలిపారు. గ్రామాలలో ఉన్న నీటి వనరులను ప్రజలు సంరక్షించాలన్నారు. ప్రతి ఇంటిలో, ప్రభుత్వ కాలి స్థలాలలో మొక్కలు నాటడం ప్రజలు అలవాటు చేసుకోవాలన్నారు. అడవులు పుష్కలంగా ఉన్ననాడు వర్షాలు విరివిగా పడతాయని, అందువల్ల భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూగర్భ జలాల నిర్వహణ పెంపుదలపై విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కార్డ్ ఎన్జీవో రాజు, ఎంపీఓ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాతను దర్శించుకున్న అదనపు కలెక్టర్



పాపన్నపేట మేజర్ న్యూస్: ఏడుపాయల వన దుర్గ భవాని మాతను మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మంగళవారం నాడు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్ శాలువాతో సత్కరించి ప్రసాదం అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ప్రతాప్ రెడ్డి, లక్ష్మీనారాయణ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

# సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



చేర్యాల/మేజర్ న్యూస్ : చేర్యాల మండల కేంద్రంలోని సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి సందర్శించారు. ఆస్పత్రిలో అందుతున్న సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో అందుతున్న సేవలు ఓపి ఎమర్జెన్సీ చెకప్ ఫార్మసీలో అందుబాటులో ఉన్న మందులను డయాగ్నస్టిక్ సేవలు అందిస్తున్న తీరును పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్య ఆరోగ్యశాఖ నిర్లక్ష్యం ఈనాడు పేదల శాపంగా మారిందని గతంలో 75% పసవాలు జరిగాయి అన్నారు. ఆస్పత్రిలో గైనిక్ డాక్టర్ లేకపోవడంతో డెలివరీలు కానీ పరిస్థితి ఏర్పడిందన్నారు. నిరంతరం ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని సిబ్బందికి దవాఖానలో మందులు లేవనే మాట రాని వద్దని ఈ ప్రాంతంలో ఏకైక ప్రభుత్వ సదు-పాయం కలిగిన ఆసుపత్రి చేర్యాలని అన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.